ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 15 జనవరి, 2026 | పేజీలు : 08

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు కుటుంబ సమేతంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం వేళ కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వాదం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, భోగి పర్వదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, శాంతి సమృద్ధులతో ముందుకు సాగాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పట్ట పగలు దొంగ తనాలు చేసే పశ్చిమ బెంగాల్ కు చెందిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను సిసిఎస్, కేయుసి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి 15 తులాల బంగారు నగలు,5.5 తులాల వెండి నగలు మొత్తం విలువ రూ.16 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేయబడిన నిందితులలో పశ్చిమ బెంగాల్ కు చెందిన ఫెరోజ్ షేక్ ,సుక్ చంద్, యామీన్ లు ఉండగా ప్రస్తుతం ఫెరోజ్ షేక్ అనే నిందితుడు పరారీ వున్నాడు. నిందితులు మద్యం, హెరాయిన్, మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జల్సాల కోసం సులువుగా డబ్బులు సంపాదించడానికి పట్ట పగలు ఇండ్ల తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగలు దొంగలించి వాటిని అమ్ముకొని జల్సాలు తీర్చుకొంటు జీవనం కొనసాగిస్తారని పోలీసులు తెలిపారు. నిందితులు అందరూ పశ్చిమ బెంగాల్ రాష్టం. ముజ్ పార గ్రామం, బేలదంగా తాలూకా, ముర్షీదాబాద్ జిల్లాకు చెందిన వారు కాగా గతంలో వీరు పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఆంధ్రా, ఒడిస్సా, మహారాష్ట్రలలో దొంగతనాలకు పాల్పడగా పశ్చిమబెంగాల్, ఆంధ్రా, మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేసి జైలు కు పంపించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల క్రితం నిందితులను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముజ్ పార పోలీసులు అరెస్ట్ చేయగా రెండు నెలల పాటు జైల్ లో ఉండి బయటకు వచ్చిన తర్వాత నిందితులు ఒక ముఠాగా ఏర్పడి తెలంగాణలో దొంగతనాలు చేయాలని పథకం వేసుకోవడం జరిగిందన్నారు. వారి పథకం ప్రకారం నిందితులు పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుండి హన్మకొండ కు వచ్చి 2025 డిసెంబర్ 17 న హన్మకొండ లోని కేయూసి పీఎస్ ఏరియా లోని పరిమళ కాలనీ, సప్తగిరి కాలనీ లలో రెండు ఇండ్ల తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగలు , నగదు దొంగిలించుకుపోయినారని, తరువాత మళ్ళీ డిసెంబర్ చివరలో హన్మకొండ కు వచ్చి దొంగతనాలు చేయడానికి ప్రయత్నించినారు కానీ అవకాశం దొరక్క తిరిగి వెళ్ళి పోయినారని తెలిపారు. ఆ తర్వాత హన్మకొండ కు ఈ నెల 10న వచ్చి మధ్యాహ్నం హన్మకొండ గోపాలపురం, శివ సాయి కాలనీ లో ఉదయం ఒక ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోని బీరువా లో గల సుమారు 15 తులాల బంగారు నగలు, 5 తులాల వెండి నగలు, కొంత నగదు దొంగిలించారని తెలిపారు. ఇట్టి విషయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు డీసీపీ సెంట్రల్ జోన్ దారా కవిత పర్యవేక్షణలో అడిషనల్ డీసీపీ క్రైమ్ బాలస్వామి, ఏసీపీ క్రైమ్ పి.సదయ్య, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో నేర స్థల వివరాలు సేకరించి వారి యొక్క ఆచూకీ కోసం ఆరా తీస్తున్న క్రమంలో నిందితులు మళ్ళీ దొంగతనాలు చెడానికి కేయూసి జంక్షన్ దగ్గర కు వచ్చి ఉన్నారనే పక్కా సమాచారం మేరకు పోలీసులు సంయుక్తంగా కేయూసి జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా నిందితులు పోలీసు వారిని చూసి పారిపోతున్న క్రమంలో వారిని పట్టుకొని విచారించగా వారు చేసిన దొంగతనాల గురించి ఒప్పుకొన్నారని తెలిపారు. పై దొంగతనాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సీపీఎస్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ, కేయూసి ఇన్స్పెక్టర్ ఎస్. రవి కుమార్, ఐటీ కోర్ టీం ఏఏఓ ఎండి. సల్మాన్ పాషా, సీపీఎస్ ఎస్సైలు రాజ్ కుమార్, సాయి ప్రసన్న కుమార్, శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుల్లు కె. మహేశ్వర్, వి.జంపయ్య, కానిస్టేబుల్లు టి.మధుకర్, బి.చంద్రశేఖర్, ఎస్. రాములు, జి. ఉపేందర్, కె.వంశీ, జి. విశ్వేశ్వర్, జి. వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించినారు.



## ఆర్టిసి క్యూలైన్‌లో
# బాల కార్మికులతో బరువు పనులు



**ప్రజాపక్షం/ములుగు:** ఆసియా ఖండంలోని అతి పెద్దదైన మేడారం జాతర భక్తులు సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు వస్తుంటారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇ బ్బందులు కల్గకుండా అన్ని సౌకర్యాలు చే యాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికి భక్తులు తల్లులను దర్శించుకొని తిరుగు ప్ర యాణం చేసేందుకు చాలా మంది భక్తులు బస్సుల వద్దకు చేరుకొని ప్రభుత్వం ఏర్పాటుచేసిన బస్సుల్లో వెళుతుంటారు. కానీ ఆర్టిసి స్కూల్ లైన్ వద్ద సంబంధిత కాంట్రాక్టర్ ప్రతి క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నప్పుడు దుంపలు బిగిస్తూ పనులు చేపట్టాలి కానీ సదరు కాంట్రాక్టర్ బాల కార్మికులతో దాదాపు పది పదిహేను మంది బాల కార్మికులతో దుంపలు మోపిస్తూ గుంతలు తగ్గిస్తూ ప నులు చెయించుకుంటున్నారు. అధికారులు మాత్రం పనుల పర్యవేక్షణ చేస్తున్నారు. కానీ బాల కార్మికులను పట్టించుకోవడం లేదని సమాచారం. కాంట్రాక్టర్ మాత్రం బాల కార్మికుల పేరుతో కూలి పని చేయించుకుంటూ డబ్బులు కాజేస్తున్నాడని సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆర్టిసి బస్టాండ్ టు లైన్‌లో ఏర్పాటు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని భక్తులు అంటున్నారు. చైల్డ్ వెల్ఫేర్ అధికారులు ఉన్నట్టా లేనట్టా.. తెలంగాణ రాష్ట్రంలోనే బాల కార్మికులు ఎక్కడ బరువు పనులు చేస్తున్న సమాచారంతో వారి వద్దకు చేరుకొని బాల కార్మికులతో పనిచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అందరికి తెలిసిన విషయమే కానీ మేడారం జాతర ఆర్టిసి బస్టాండ్ క్యూలైన్లు ఏర్పాటుచేస్తున్న కాంట్రాక్టర్ బాల కార్మికులతో పనులు చేస్తున్నాడని దీనిపై చైల్డ్ వెల్ఫేర్ అధికారులను ఫోన్ చేసి అడుగగా మేము మేడారం నుండి వెళ్ళిపోతున్నామని రేపు చూస్తామని నిర్లక్ష్యంతో చెబుతున్నారు, కానీ బాల కార్మికుల పరిస్థితి ఏంటి చైల్డ్ వెల్ఫేర్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి.

# సీనియర్ నేషనల్‌లో ఒడిశా జోరు...

## నిష్క్రమించిన తెలుగు రాష్ట్రాల జట్లు... నేడు ఫైనల్స్

**ప్రజాపక్షం/కాజీపేట :** 58వ సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ లో ఒడిశా పురుషుల , మహిళల జట్లు జోరు కొనసాగించి సెమిస్ కి చేరాయి.హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ జాతీయ స్థాయి పోటీలో తెలుగు రాష్ట్రాల జట్లు క్వార్టర్ ఫైనల్లోనే నిష్క్రమించి నిరాశపరిచాయి. నువ్వా నేనా అన్నట్లు సాగిన పురుషుల ప్రీ క్వార్టర్ ఫైనల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు 2821 స్కోర్ తేడాతో ఆతిథ్య తెలంగాణ జట్టుకు షాక్ ఇచ్చింది. కిక్కిరిసిన ప్రేక్షకుల నడుమ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ లో తెలంగాణ జట్టులోని డిఫెండర్లు ఆశించిన మేర రాణించకపోవడం,ఆటగాళ్ల మధ్య సమన్వయ లోపంతో చేజింగ్ లో అధిక ఫౌల్స్,వ్యూహాలు వికటించిన ఫలితంగా ఓటమి పొందారు. డిఫెండర్లు జి. సుధీర్, బి. నరేష్ లు చెరో 2 ని.లు టైమింగ్ ఇవ్వగా, టి.నిరీక్షణ్,ఎన్. రాకేష్ లు చెరో 4 పాయింట్లు సాధించారు.ఆంధ్రప్రదేశ్ చట్టంలోని కిరణ్ ఆల్ రౌండ్ ప్రతిభతో 2ని.లు,1.5 ని.లు టైమింగ్ తో పాటు నాలుగు కీలక పాయింట్స్ సాధించి జట్టు విజయంలో ముఖ్య భూమిక వహించాడు.రామ్మోహన్,నరసయ్యలు సైతం రాణించి ఆంధ్ర జట్టు విజయానికి దోహదపడ్డారు. **క్వార్టర్ ఫైనల్స్ ఫలితాలు:** పురుషుల విభాగంలో నిరుటి విజేత రైల్వేస్ జట్టు కర్ణాటక పై 23 15 స్కోర్ తేడాతో గెలుపొందింది.రైల్వేస్ జట్టులో మహేష్ ఆదిత్యలు చెరో 3,4 ని.లు ఆడగా,రోహన్ జగన్నాథులు చెరో 4 పాయింట్లు సాధించారు.మరో మ్యాచ్ లో ఒడిశా జట్టు 2923 స్కోర్ తేడాతో ఓడించి సెమిస్ కు చేరింది. కొల్హాపూర్ జట్టు ఢిల్లీపై 36 24 స్కోర్ తో గెలుపొందింది.చివరి క్వార్టర్ ఫైనల్లో ఆంధ్ర జట్టు 16 23 స్కోర్ తో నిరుటి రన్నరప్ మహారాష్ట్ర చేతిలో పరాజయం పాలైంది. ఆంధ్ర జట్టులో కె.రాంమోహన్ 1.28ని.లు ఆడగా,కిరణ్, ఫణీ, వీరాంజనేయులు చెరో 4 పాయింట్లు సాధించారు.సెమీఫైనల్ లో రైల్వేస్,ఒడిషాతో, కొల్హాపూర్,మహారాష్ట్రతో తలపడనున్నాయి .

**మహిళల విభాగంలో:** మహిళల క్వార్టర్ ఫైనల్ లో డిఫెండింగ్ ఛాంపియన్ మహారాష్ట్ర 207 స్కోర్ తో పశ్చిమబెంగాల్ పై,ఢిల్లీ కొల్హాపూర్ పై 27 25 స్కోర్ తో,ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా 24 15 స్కోర్ తేడాతో గుజరాత్ పై,నిరుటి రన్నరప్ ఒడిషా 2420 స్కోర్ తేడాతో కర్ణాటక పై విజయం సాధించి సెమిస్ లోకి ప్రవేశించాయి.సెమిస్ లో మహారాష్ట్ర,ఢిల్లీతో,ఒడిషా,ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తో అమీతుమీకి సిద్ధమయ్యాయి.బుధవారం జరిగిన మ్యాచ్ లను భారత ఖోఖో సమాఖ్య చైర్మన్ త్యాగి, ప్రధాన కార్యదర్శి ఉపార్ సింగ్ , భారత ఖోఖో సమాఖ్య ఎథిక్స్ కమిషన్ చైర్మన్,తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ప్రారంభించగా ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి,పోటీల నిర్వహణ కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్, రాజారపు రమేష్ లు పాల్గొన్నారు.



## వైభవంగా భోగి మంటలు

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో ప్రగతి యువజన సంఘం, ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువకులు రావి చెట్టు వద్ద భోగి మంటలు నిర్వహించారు. యువతి, యువకులు, చిన్న పెద్ద అందరూ ఉత్సహంగా భోగిమంటలు వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిరవించిన అనంతరం ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కార్మికులు ఆటపాటలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రగతి యూత్ వ్యవస్థాపకుడు పబ్బు సతీష్, యూత్ అధ్యక్షుడు బాలసాని చిన్న కుమార స్వామి, ప్రగతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పబ్బు అశోక్, గౌరవ అధ్యక్షుడు బాలసాని దేవేందర్ గౌడ్, ప్రగతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గోవిందాద్రి కొండపై ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలిసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమేతుడైన శ్రీ గోవిందరాజ స్వామి పరమ పవిత్రమైన దివ్య సన్నిధానం నందు ఈ ధనుర్మాస ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించబడింది శ్రీ గోవిందరాజుల గుట్టపై అదేవిధంగా గోవిందరాజస్వామి ఉత్సవమూర్తుల ఆలయం నందు ఈ ధనుర్మాస ఉత్సవాల్లో ప్రతి నిత్యం స్థానిక మహిళలు పెద్దయెత్తున అఖండ మంగళహారతులతో ఆలయానికి విచ్చేసి శ్రీ గోదాదేవి మాత రచించి పాడిన 30 పాసరములను ప్రతి నిత్యం ఒకటి చొప్పున ఆ స్వామివారికి సమర్పిస్తూ ఉంటారు. శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవానికి వరంగల్ నగరం నుండి దాదాపు 2వేల మంది భక్తులు విచ్చేసారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు, రాష్ట్ర పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు బాష్పాక సదానందం, నర్ర శశిధర్, నర్ర బబ్లు, వనం శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ 6వ వార్డులో డోజర్‌తో శుభ్రత కార్యక్రమం

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రం లోని 6వ వార్డులో బుధవారం శుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, వార్డు సభ్యులు మౌటం మౌనిక పర్యవేక్షణలో డోజర్ సహాయంతో మురుగు, చెత్తను తొలగించి పరిసరాలను క్లీన్ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించగా, స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శుభ్రత కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రజా ప్రతినిధులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన సింగాపురం ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థీవ దేహానికి సర్పంచ్ గుజు సుధాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెదలు బిక్షపతి, గర్వందుల భాస్కర్, గాజుల నరేందర్, మద్దెల కొమురయ్య, పూజారి కుమార్, గోలి ఇంద్రారెడ్డి, సాకలి ఎల్లయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుముల్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వ్యతిరేకి కడియం

**ప్రజాపక్షం/జనగామ :** జనగామ జిల్లా వ్యతిరేక కడయం శ్రీహరి, మళ్లీ జనగామ జోలికొస్తే అగ్నిగుండమే అని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాలోనే సీనియర్ నాయకుడినని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి జనగామ జిల్లాకు గాని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి గానీ ఏమీ చేయలేదన్నారు. తాను లేఖ రాయడం వలనే జనగామ వచ్చిందని, ఆ లేఖను తన కార్యకర్తల ద్వారా బయటపెట్టించి నా చిత్ర పటాన్ని ఉరితీయించిన వ్యక్తి కడయం శ్రీహరి అన్నారు. బుధవారం జనగామలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తాటికొండ రాజయ్య మాట్లాడారు. పాలన సౌలభ్యం కోసం కేసీఆర్ 33 జిల్లాలు చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొమ్మి జిల్లాలను కుదించాలని చూస్తున్నారన్నారు. చిన్న జిల్లాలు, మండలాల వలన పాలన సౌలభ్యం పెరిగి ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలు ఒక్కటి అమలు చేయకపోగా జిల్లాలను సైతం కుదించి ప్రజల్ని అయోమయానికి గురి చేయాలని చూస్తుందన్నారు.



రేవంత్ పాలన తుగ్లక్ పాలన లాగా ఉందని, ప్రజలు రేవంత్ పాలనను ఈసరించుకుంటున్నారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువ కాలం మంత్రిగా పని చేసిన కడయం శ్రీహరి ఏం సాధించాడని ప్రశ్నించారు. దేవాదుల పనులు సైతం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాలంలోనే పూర్తి చేయబడ్డాయని, నేను దేవాదుల ప్రారంభించాలన పిండాలు పెడితే గానీ అప్పటి టిడిపి ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు బాల్నె సిద్దిలింగం, మాజీ ఎంపిపి వై కుమార్‌గౌడ్, శంకరయ్య, మాజీ జడ్‌పిటిసి మణికంఠ, విజయ, చౌదరపల్లి శేఖర్, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బీసీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును బీసీ జేసి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్ మరియు రిపోర్టర్లు పరిపూర్ణ చారి, సుధీర్ లతో పాటు మరో జర్నలిస్ట్ కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. మహిళ ఐఏఎస్ ను డీఫేమ్ చేసిన కేసులో మరియు మంత్రి వార్త వ్యవహారంలో బీసీ జర్నలిస్టులపై ప్రభుత్వం కక్షగట్టి అరెస్టు చేసి, ఇప్పటివరకు అరెస్టు చూపకపోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా ఛానల్ యజ



మాన్యం సీఈవో పైన కూడా కేసులు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నట్లు తెలియ వచ్చిందని, ప్రభుత్వానికిప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే బేషరతుగా వదిలిపెట్టాలని, ప్రభుత్వ విధానాలను మార్చుకోకపోతే బీసీ సమాజమంతా తిరగబడుతుందని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు చేసిన జర్నలిస్టులపై ఇలాంటి కేసులు పెట్టకుండ వెంటనే విడుదల చెయ్యాలని ప్రభుత్వన్ని డిమాండ్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ చేశారు.

## నెక్కొండ రాజకీయాల్లో కదిలికలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల అనంతరం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో రాజకీయ వాతావరణం వేగంగా మారుతోంది. భారత రాష్ట్ర సమితి తీసుకున్న కొన్ని నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో అసంతృప్తిని రేకెత్తించినట్లు తెలుస్తోంది. ఓటమిపాలైన పలువురు సర్పంచ్‌లు, పలువురు అభ్యర్థులను పార్టీ నుండి సస్పెండ్ చేయడం గ్రామ స్థాయిలో చర్చకు దారితీసింది. సస్పెండ్‌కు గురైన నేతలు ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం? ఈ చేరికలు నియోజకవర్గ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని స్థానిక రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాబోయే ఎంపిటిసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బలమైన స్థానిక నేతలను ఆకర్షించే దిశగా అడుగులు వేస్తోందన్న మాట వినిపిస్తోంది. ఇదే సమయంలో కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులను ప్రజల సానుభూతితో మరల బరిలోకి దించేందుకు భారత రాష్ట్ర సమితి ప్రయత్నాలు చేస్తోందన్న చర్చ కూడా జరుగుతోంది. నెక్కొండ మండలంలో చోటు చేసుకుంటున్న ఈ రాజకీయ కదలికలు రాబోయే ఎన్నికలలో కీలకంగా మారనున్నాయనే అభిప్రాయం క్షేత్రస్థాయిలో వ్యక్తమవుతుంది.

## పేదల వ్యతిరేక ‘వీబీజీ రామ్ జీ ’చట్టం ప్రతుల దగ్ధం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** స్వతంత్ర భారత దేశం చరిత్రలో పేదలు దశాబ్దాల పాటు పోరాటం చేసి సాధించుకున్న ఏకైక హక్కు ఐనటువంటి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను తొలగిస్తూ దాని స్థానంలో మరో కొత్త చట్టం తీసుకొచ్చి పేదలను మోసం చేస్తున్నదని వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదునూరి వెంకట్రాజం అన్నారు. సంఘం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం భోగి మంటల్లో అట్టి నూతన చట్టం నమూనా ప్రతులను దహనం చేశారు. బాలసముద్రం లోని సంఘం జిల్లా కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట్రాజం మాట్లాడుతూ కొత్త చట్టం పాతదానికన్నా మరింత మెరుగ్గా ఉంటుందని బీజేపీ ప్రభుత్వం చెప్పేదంతా అబద్ధమని, 90 శాతం నుండి 60 శాతం వరకు నిధులను కేంద్రం తగ్గించడం ఎలా మెరుగైందని ప్రశ్నించారు. రాష్ట్రాలపైన భారం వేసి తప్పుకొని పేదలకు అన్యా యం చేస్తున్నారని విమర్శించారు. పేదప్రజల పైన,జాతిపిత మహాత్మాగాంధీ పైనున్న వ్యతిరేకత మాత్రమే ఈ కొత్త చట్టంలో ఉందన్నారు. ఈ చట్టాన్ని ప్రతిఘటిస్తామని , అందుకు పేదల్ని చైతన్యం చేస్తామని




తెలిపారు. అందుకనుగుణంగా బీకేఎంయూ ఆధ్వర్యంలో పోరాట కార్యాచరణ రూపకల్పన చేస్తున్నామని అన్నారు. కేంద్రం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను యథావిధిగా వీలైతే మరింత బలోపేతం చేస్తూ అమలు జరిపేంత వరకూ ఆందోళనలూపోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టిపాక రవి, సంఘం నాయకులు రాంబాబు, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

### వెంచర్‌లో చనిపోవడంలో అనుమానాలు

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ మండలంలోని పెద్దపహాడ్ పరిసర ప్రాంతాల్లోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్‌లో సైదులు అనే వ్యక్తి మృతి చెందడం పలు అనుమానాలు తావిస్తుంది. విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లుగా పలువురు భావిస్తుండగా ఒంటిపై బట్టలు లేకపోవడంతో ఎవరైనా నిప్పంటించి చంపారా అనే కోణంలో పోలీసులు ఆరా తీసుస్తున్నారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం జనగామ పట్టణానికి చెందిఇఇన పురిగింజ నరేందర్ అనే వ్యక్తి చంపక్‌హిల్ గుట్టల్ని అనుకొని పెద్దపహాడ్ పరిసర ప్రాంతంలో 17 ఎకరాల్లో వెంచర్ చేస్తున్నారు. సూర్యపేట ప్రాంతం సిరిగొండలోని నర్సింహుల పేటకు చెందిన సైదులు ఆయన భార్య రేణుకను ఇక్కడ కాపలా ఉంచారు. బుధవారం ఉదయం వెంచర్ యజమాని నరేందర్ అక్కడికి వెళ్లి వచ్చారు. కాగా 10 గంటల సమయంలో వ్యక్తి పూర్తిగా కాలి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే అక్కడ షెడ్ ఉన్నప్పటికి విద్యుత్ సౌకర్యం లేదు. గతంలో చుట్టు గ్రిల్స్ ఏర్పాటు కోసం మేయిన్ లైన్ నుండి అక్రమంగా విద్యుత్ తీసుకొని వాడుకున్నారు. ఆ వైర్లు అలాగే వదలి వెళ్లినట్లు తెలుస్తుంది. పూర్తిగా సోలార్ లైట్లలోనే అమర్చారు. విషయం పోలీసుల వద్దకు చేరడంతో పోలీసులు పంచనామ నిర్వయించి శవాన్ని ఏరియా హాస్పటల్‌కు తరలించారు. కాగా వెంచర్ యజమాని మాత్రం తమ తప్పేమి లేదని చెబుతున్నారు.

## యాదవ మహాసభ అధ్యక్షులుగా మధుకర్

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం యాదవ మహాసభ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షులు దేవన బోయిన కుమార్ యాదవ్, పరకాల నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు ఒడిదల మల్లయ్య యాదవ్ హాజరైనారు. ఆత్మకూరు మండల యాదవ సంఘం అధ్యక్షులుగా మధుకర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిగా మాదం శ్రావణ్ కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. వారికి ఆమోద పత్రాలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై ఉంచిన యాదవ కులస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ ఉంటామని, మాకు సహకరించిన జిల్లా నాయకులకు, యాదవ కులస్తులకు సేనార్థులు తెలిపారు . ఈ సందర్భంగా యాదవ కులస్తులు భారీగా పాల్గొన్నారు.

## ముళ్ల పొదలను తొలగించిన సర్పంచ్ సాంబయ్య




**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండల కేంద్రం ఉప్పరపల్లి శివారు నుండి లోక్యతండ వరకు రోడ్డు ఇరువైపులా ముళ్ల పొదలు ఉండడం వలన ప్రయానీకులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయానే ఉద్దేశంతోనే జెసిబి సహాయంతో ముళ్ల పొదలను తొలగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ సాంబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/రాయపర్తి:** క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి షటిల్ పోటీలలో గెలుపొందిన యువకులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలని అన్నారు. క్రీడలు మానసిక ప్రశాంతతకు శారీరక ధృడత్వానికి దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని యువకుల క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, జీవన్, ఉబ్బని మధు, పిరని రవీందర్, ఐత జంపి, గారే నరేష్, అఖిల్, సతీష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## భోగి సంబురాలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున సంక్రాతి భోగి సందర్భంగా భోగి సంబరాలు అంబరాన్ని అంటాయి. వాకర్స్ పెద్దసంఖ్యలో పాల్గొని భోగి పాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ అధ్యక్షులు పాలాభిందెల మల్లయ్య, ఉషోదయ వాకర్స్ భాద్యులు దాసరి ప్రసాద్, సాదు మహిపాల్ రెడ్డి, బొడ్డుపల్లి ఉపేంద్రం, కాపరబోయిన శ్రీనివాసు, ముల్లంగి వెంకట్ రెడ్డి, తీగల రాజేందర్, సుంకరి వెంకటేశ్వర్లు, కళ్లెం వెంకట్ రెడ్డి, పమ్మిరాజు, కన్నా అశోకబాబు, కోట కనకయ్య, నాళ్ళ వేణుగోపాల్, దామోదర్ శర్మ తో పాటు మిత్ర వాకర్స్ అధ్యక్షులు కటికరెడ్డి శ్రీనివాస్, కేదాసు వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ




**ప్రజాపక్షం/ములుగు :** ములుగు మండలం జగన్నగూడెం బోడ రామయ్య గడ్డ, గుత్తికోయగూడెంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 8గంటలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ బ్రాంచ్ అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ములుగు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు దివాకర టిఎస్ ఆదేశానుసారం అభయ ఫౌండేషన్ అందించిన దుస్తులను 20 కుటుంబాలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎ అప్పయ్య, వైస్ చైర్మన్ జి శ్రీనివాస్, కోశాధికారి ఎస్ సతీష్, కార్యదర్శి సిహెచ్ రమేష్, ములుగు జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు జి మహిపాల్‌రెడ్డి, ములుగు జిల్లా వాలంటీర్స్ ఎస్ రవీందర్ రెడ్డి, పింగిలి నాగరాజు, సర్పంచ్ ఈకు కుమార్, గూడెం పెద్ద మాడవి లింగమూర్తిలతో గూడెంలో నివసిస్తున్న గుత్తికోయలకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ గుత్తికోయ గూడాలను అభివృద్ధి చేసే దిశలో వారికి అవసరమగు సామాగ్రిని వస్తువులను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులతో పాటు, గొత్తికోయ సంఘం పెద్దలు, గొత్తికోయవాసులు పాల్గొన్నారు.

## గోదా, రంగనాథుల కల్యాణం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలం జీడికల్ గ్రామంలో గల శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో, ధనుర్మాసోత్సవాలు ముగించుకొని, గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం, అర్చకులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో, చిందం వంశీ, రికార్డ్ అసిస్టెంట్, కొండబోయిన భరత్, సిబ్బంది మల్లేశం, సందీప్, అర్చకులు భార్గవాచార్యులు, మురళి, కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టమ్మ తల్లికి శుద్ధి పండగ



**ప్రజాపక్షం/ములుగు:** ఆదివాసీ నాయకపోడు ములుగు గట్టమ్మ తల్లి పూజారుల సంఘం అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో గట్టమ్మ తల్లి దేవాలయం వద్ద శుద్ధి (గుడి మెలిగే) పండగను ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ పూజారులు వారి కుటుంబాలతో సహా ఉదయాన్నే లేచి ఇంటిల్లిపాది శుభ్రం చేసుకొని దేవాలయం వద్దకు చేరి మొదటి మొక్కులు తల్లి పూర్వపు ఘట్టం వద్ద ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి అడవిలో నుండి పాలపురుగును తీసుకువచ్చి పందిరి వేసి రంగులు వేసి పసుపు కుంకుమతో బొట్లు బోనాలతో పూర్వపు గట్టమ్మ తల్లిని ఐదు కుండల నీళ్లతో అమ్మవారికి అలంకరణ చేసి శివశక్తులతో గట్టమ్మ తల్లికి కావాల్సిన నైవేద్యాలు ఏర్పాటు చేసి నేటి నుండి శుద్ధి పండగను నిర్వహించడం జరుగుతుంది. పూర్వపు గట్టమ్మను అలకరించిన అనంతరం ప్రస్తుతం ఉన్న గట్టమ్మ తల్లికి సమ్మక్క సారలమ్మ గద్దెల చుట్టు గుడి ఆవరణం శుభ్రం చేసి అనంతరం అమ్మవారి అలంకరణ చేసి పూజారులు వారి కుటుంబ సభ్యులు మొక్కులు అప్పజెప్పడం జరుగు తుంది. నేటి నుండి జాతర ప్రారంభమై మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ముగుస్తుందని కొత్త సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త లక్ష్మయ్య, అరిగెల సమ్మయ్య, ఆకుల మొగిలి, మోట్లపల్లి సరోజన, ఈర్సిరెడ్డి, సారక్క, చిర్రా స్వరూప, ఆకుల రఘు, కొత్త రవి, కొత్త నీలయ్య, కొత్త సమ్మయ్య, అరిగెల సంజీవ, అచ్చ రాజు, అచ్చ లక్ష్మణ్, మండపు అర్జయ్య, మండప సురేష్, కొత్త రాజ్‌కుమార్, కొత్త రమేష్, చిర్రా చిరంజీవి, అరిగెల సారయ్య, చిర్రా రాజ్‌కుమార్, మోట్లపల్లి స్రవంతి, ఆదివాసీ నాయకపోడు ప్రధాన పూజారులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన ముగ్గుల పోటీలు

### ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉషాదయాకర్‌రావు



**ప్రజాపక్షం, తొర్రూరు :** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించగా మహిళలు, యువత అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వెయ్యి మందికి హెల్మెట్‌లు, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్న ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ యువతులు, మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని అందంగా ముగ్గులు వేయడంతో పాటు వాటికి కలర్ అద్దడం అభినందనీయమన్నారు. అనంతరం గెలుపొందిన ఆరికి రూ.ఐదు వేలు, రూ.మూడు వేలు, రూ.రెండు వేలు, పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వెయ్యి మందికి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉషాదయాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మరిచిపోయారన్నారు. ప్రభుత్వ పాలనలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతీ ఒక్క వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, సోషల్ మీడియా నాయకులు, యువతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సంబరంగా భోగి వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలంలో ప్రజలు భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆర్యవైశ్యులు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతాల్లో భోగి మంటలను వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గూడూరు మండలం కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఆర్యవైశ్య సంఘం సింధూర్ మార్గంలో నగర్ ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా భోగి మంటలను వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం సింధూర్ మార్గం నగర్ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగి మంటలలో నర్సంపేట మహబూబాబాద్ వెళ్లే వాహనదారులు వేడుకల్లో పాల్గోన్నారు. ఆర్యవైశ్యుల సంఘం సింధూర్ మార్గం నగర్ చెందిన నాయకలు మాట్లాడుతూ భోగి పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరికీ భోగి పండుగ నాటు నుంచి అష్ట ఐశ్వర్యాలు సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షీంచారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు సంఘం సభ్యులు సింధూర్ మార్గం నగర్ చెందిన వాసులు పాల్గోన్నారు.

## జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో జనసేన పోటీ

### జిల్లా కో- ఆర్డినేటర్ దాసరి రావిష్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** జనసేన అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం మేరకు మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గంలలో రాబోయే మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ పోటీకి సిద్ధంగా ఉందని జిల్లా కో ఆర్డినేటర్ దాసరి రావిష్ తెలిపారు. బుధవారం. బుదవారం ఇక్కడ జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థాగతంగా కూడా జనసేన బలోపేతం దిశగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి భావజాలాన్ని, ఆశయాలను, తెలంగాణ ప్రాం తం పట్ల ఆయనకున్న అనుబంధాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మహిళలు,యువత పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కొత్తగా వచ్చే వారిని ఆహ్వానించి త్వరలో చేరికల కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామన్నారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గం లో జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా బరిలో నిలిచే ఆశావాహులు, నియోజకవర్గంలలో ఉన్న జనసైనికులు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ తరఫున చేస్తున్నటువంటి సామాజిక, ప్రజాసేవపోరాట కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని రానున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగా బరిలో నిలుస్తున్న అభ్యర్థులను, జనసేన పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు చక్రపాణి గౌడ్, చింత రమేష్, ఆసిఫ్, ఉదయ్ కుమార్, వేర్పుల అనిల్ కుమార్, తగరం వివేక్, కొండ్రా శ్రీకాంత్, మేకల గోపాల్, సురేష్, నీరజ్, నాయకులు పాల్గొన్నారు.



## క్రీడలు శరీర దృఢత్వానికి దోహదపడతాయి: సర్పంచ్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** క్రీడలు శరీర దృఢత్వానికి దోహదపడతాయి. యువత చెడు మార్గంలో నడవకుండా, క్రీడలపై మక్కువ చూపాలని, సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు అన్నారు. సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా, మండల కేంద్రానికి చెందిన, కీర్తిశేషులు, కేమెడీ మల్లయ్య, జ్ఞాపకార్థం, వారి కుమారుడు, ఉప సర్పంచ్ కేమిడి కవిత వెంకటేష్, ఆధ్వర్యంలో, యువతకు, క్రికెట్, పోటీలను నిర్వహించారు. క్రికెట్‌లో గెలుపొందిన, యువతకు ప్రథమ బహుమతి 5116 రూపాయలు, ద్వితీయ బహుమతి, 2516 రూపాయలు, సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు, ఉప సర్పంచ్, గట్ట గల్ల రాజయ్య లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి వీరన్న, బెజం ఆంజనేయులు, టీచర్ ప్యాట ఎల్లయ్య, యువకులు, కౌశిక్, ఆదిత్య, కిషోర్, కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ టెండర్లు వేయకుండానే పనులు

### కమిషన్ల పేరుతో ఇష్టం వచ్చిన వారికి అప్పగింత
### టెండర్ల ద్వారా అందరికి న్యాయం చేయాలి

**ప్రజాపక్షం/ములుగు:** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరకు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనుల కొరకు 251కోట్ల నిధులను కేటాయించింది. అందులో శానిటేషన్ పనులకు సంబంధించి దాదాపు రూ.10లక్షలు కేటాయించారని కానీ సంబంధిత అధికారులు మాత్రం టెండర్లు వేయకుండానే కమిషన్ల పేరుతో ఇస్తే వచ్చి వారికి పనులను అప్పజెబుతూ మిగతా వారికి సున్నం పెడుతున్నట్లు సమాచారం. 2024 జాతరలో అప్పుడు శానిటేషన్ పనుల్లో అందరికి న్యాయం చేసి పనులు ఇచ్చినట్లు వారు చెప్పారు. కానీ ఇప్పుడు ఒకరికి అప్పజెబుతూ టెండర్లు వేయకుండానే అతని ద్వారానే కమిషన్లు తీసుకొని టెండర్లు వేస్తున్నట్లు మిగతా కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడారం జాతరలో దాదాపు మూడు కోట్లకు పైగా దేశం నలుమూలల నుండి అనేక సంఖ్యలో భక్తులు వచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటారని అందువలన జాతరలో ఎలాంటి చెత్తా చెదారం లేకుండా ఎప్పటికప్పుడు ముఖ్యంగా టాయిలెట్లు శుభ్రం చేసే కూలీలను ఎక్కువ మొత్తంలో పెట్టి అందరికి న్యాయం జరిగేలా కూలీలను అప్పజెప్పాలని మిగతా డాక్టర్లు అంటున్నారు. ఇప్పటికైనా బాత్రూంలను శుభ్రంగా చేసి వారందరికి న్యాయం చేసే విధంగా అధికారులు చూసి టెండర్ల ద్వారానే పనులు అప్పజెప్పాలని వారన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత



**ప్రజాపక్షం/ములుగు టౌన్:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని ములుగు జిల్లా ఇంచర్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ అధ్యక్షతన రంగవల్లుల పోటీలు నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు పెద్దయెత్తున స్పందించి భారీ స్థాయిలో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. అనంతరం విజేతలను ప్రకటించి బహుమతులను అందజేశారు. ప్రథమ విజేత ముంజ జాబిలి రూ.2వేల విలువైన బహుమతిని సర్పంచ్ అందించారు. ద్వితీయ విజేతగా తంగళ్లపల్లి సుష్మ శ్రీనివాస్‌కు ఉప సర్పంచ్ మామిడి అశోక్ రూ.1వెయ్యి విలువ గల బహుమతిని ప్రధానం చేశారు. తృతీయ విజేత గొట్టేముక్కుల సంధ్య రాకేష్ కుమార్‌కు మాజీ పిఏసిఎస్ చైర్మన్ వేముల సమ్మిరెడ్డి రూ.500 విలువైన బహుమతి అందించారు. అదనంగా ముగ్గురిని సెలెక్ట్ చేసి వారికి కన్సొలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొట్టెపాక శ్రీనివాస్ ఉసికమల్ల మనోహర్, కడాసుల లక్ష్మణ్,, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాలకు సజీవ సాక్ష్యం సంక్రాంతి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తభారతీయ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంద ని,మన మన సంక్రాంతి సంస్కృతి సంప్రదాయాలకు సజీ వంగా పం డుగలు నిలుపుతాయని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపా లిటీ పరిధిలోని 11వ వార్డు వేశాలపల్లి లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన ఇప్ప కాయల మనస్విని మొదటి బహుమతి రూ. 5016, పొట్ల రజని ద్వితీయ బహుమతి రూ.3016/, నల్ల మౌనిక తృతీయ బహుమతి రూ. 2016/ లను అంద చేశారు. అదే విధంగా వేశాలపల్లిలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వేషాల రవీందర్ అడ్వకెట్ గారు తన సొంత ఖర్చులతో భక్తుల సౌకర్యార్థం నీటి ట్యాంక్ ఏర్పాటు చేయగా నల్లా తిప్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికి ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలి యచేస్తూ, ఈ సంక్రాంతి మీ జీవితాల్లో కొత్త వెలుగు లు నింపాలని కోరారు.మన ప్రతిభను,మన గొప్ప సం ప్రదాయాలను గౌరవించుకుంటూ ముందుకు సాగా ల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ రోజు ము గ్గుల పోటీల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న అమ్మా యిలు, ఐదో తరగతి చిన్నారులు, డిగ్రీ చదువుతున్న యువతులతో పాటు పెద్దలు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ తరం ఆ తరం మధ్య ఏర్పడిన ఈ కలయిక మన భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని ప్రతిబింబి స్తుందని, ఇలాంటి కార్యక్రమాలు మన సంప్రదాయా లను సజీవంగా నిలుపుతాయన్నారు. భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ కౌన్సిలర్ భానోత్ రజిత జమ్ములాల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలగాణ ఉద్యమకారుడు మృతి



**ప్రజాపక్షం/రేగోడ్ :** గ్రామానికి చెందిన డాక్టర్ సంగమేశ్వర్ రెడ్డి బుధవారం తుది శ్వాస విడిచారు సంగమేశ్వర్ రెడ్డి భార్య మూడు రో జుల క్రితం అనారోగ్యం తో మృ తిచెందగా మం గళవారం అంత్యక్రియలు జరిగాయి మూ డు రోజుల భార్య చనిపోయిందని మనస్థాప నతో భర్త కుడా మృతి చెందడం జరిగాంది సంగమేశ్వర్ రెడ్డి తెలంగాణ ఉద్యమ సమ యంలో ముందుండి పోరాడాడు తెలంగాణ ఉద్యమకారుడు సంగమేశ్వర్ రెడ్డి మృతి పై ప్యారారం జయరావు పలువురులు సంతాపం తెలిపారు

## ప్రజల విశ్వాసాన్ని పెంచే విధంగా విధులు

### జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిస రాల శుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ విధానం తదితర అంశాలను జిల్లా ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు స్నేహపూర్వక వాతావరణం కల్పిం చడంతో పాటు, త్వరిత న్యాయం, పారదర్శక సేవలు అందేలా ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# క్రీడలు దేహదారుడ్యానికి అవసరం

### కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** కీర్తిశేషులు మేకల ఆదిలక్ష్మి బానయ్య, జ్ఞాపకార్థం ఎంబీఏ మరియు ఈసీబీ సేవా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం నూతన సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ క్రీడోత్సవాలను ఎస్ఐ వెంక టేష్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ యువత శారీరక మానసిక ఉల్లా సానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు, యువత సమాజ ప్రగతి కోసం పాటు పడాలని పిలుపుని చ్చారు. యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ కు దూరంగా ఉండి శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన, యువకులుగా ఎదిగి భావి భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు, ప్రతి సంవత్సరం గ్రామంలో ఈ తరహా క్రీడోత్సవాలు నిర్వహించడం గర్వకారణని పేర్కొంటూ ఈ క్రీడోత్సవాలను విజయవంతంగా ఏటూరు గ్రామస్తులు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఏటూరు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కురుసం రమాదేవి నాగరాజు, ఉప సర్పంచ్ చిట్యాల మహేశ్వరి ముతేష్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదారాలు ఉంటే నిరూపించండి...

### బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయం పేట మున్సిపాలిటిలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ దారాలు ఉంటే నిరూపించాలని ఆనవసర ఆరోపనలు చేస్తే సహించేదిలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుదవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీని యర్ నాయకులు చౌదరి సుప్రబాతరావు, సరాపు యాదగిరి, గజవాడ నాగరాజులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేస్తున్న అబివృద్దిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపనలు చేస్తున్నారని మండిప డ్డారు. గత బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అవినీ తిని కప్పిపుచ్చుకునేందుకు 2.5కోట్ల అవి నీతి జరిగిందని చెప్పడం సరైంది కాద న్నారు. అంతేకాని ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు చేస్తున్న అవినీతి ఆరోపనలు చేయడం మానుకోవాలని హి తవు పలికారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేమె యాదగిరి, దోమ కొండ యాదగిరి, జొన్నల బాలు, సుంకోజు దామోదర్, చింతల స్వామి, శివ, పోచ మ్మల గణేష్, డాకి స్వామి, పోచమ్మల అశ్వి ని శ్రీనివాస్, ఎనిశెట్టి అశోక్‌గుప్తాతో పాటు తదితరులు పాల్గొన్నారు

## జీరో బిల్ పంపిణీ చేసిన ఎఈ

**ప్రజాపక్షం/నిజాంపేట్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకంలో భా గంగా ఉచిత కరెంటు బిల్లు సంబంధించిన బాండ్లను లబ్ధి దారులకు అందజేయడం జరిగిందని ఏఈ గణేష్ అ న్నారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రా మంలో బుధవారం లబ్ధిదారులకు బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు బాండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. గ్రామస్తులు మ్యాదరి నర్సింలు, ఊడేపు మల్లయ్య, మ్యాదరి సత్తయ్య ఉన్నారు.



## టుకె రన్ విజేతలకు బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మీ గౌడ్ ఆధ్వర్యంలో పిల్లలకు టు కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంక్రాంతి పాఠశాలలో సెలవు సంద ర్భంగా పిల్లలకు ఫిట్నెస్ గా అల్లదకరంగా ఉండేందుకు టు కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. టు కె రన్ లో అండర్ 12 విజేతలు మొదటి బహుమతి దేశెట్టి రేవంత్, రెండవ బహుమతి మెట్టు శ్రీనిధి, మూడవ బహు మతి రుద్రారం సద్విన్ విజేతలుగా నిలిచారు. అండర్ 16 ఇయర్స్ విజేతలు మొదటి బహుమతి దొంతరమైన పవన్, రెండో బహుమతి నీరుటి నిఖిల్, మూడవ బహుమతి గుర్రాల రాఘవేంద్ర, విజేతలుగా నిలిచారు.

## జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సుల సంఖ్యను పెంచాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మేడారం మహా జాతరకు వెళ్ళే బక్తుల సౌకర్యార్థం బస్సుల సంఖ్యను పెంచి ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని బుధవారం మహాదేవపూర్ గ్రామపంచాయి తీ పాలక వర్గం ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గడ్డం స్వామి,చీర్ల వంచ చంద్రశేఖర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిఎం కార్యాల యంలో డిఎంకు వినతి పత్రాన్ని అందించారు. సందర్భంగా వార్డు సభ్యుడు గడ్డం స్వామి మాట్లాడుతూ మహాదేవపూర్ పలి మెల మండలాలలోని గ్రామాల నుండే కాకుండా మహారాష్ట్ర ఛత్తీ స్గడ్ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు వయా మహాదేవపూర్ నుండి వెళ్లాల్సి వస్తున్న క్రమంలో మేడారం మహా జాతరకు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొంటారని దీనిని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా బస్సుల సంఖ్యను పెంచా లని కోరినట్లు తెలిపారు.అలాగే భక్తులకు కాలకృత్యాలు తీర్చుకో వడానికి బస్ స్టేషన్‌లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు పేర్కొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా కార్మికులకు సెలవు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికులకు సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ గురువారం సెలవు ప్రకటించారు.నిరంతరం ప్రతిరోజూ గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా తమవంతు బాద్యత నిర్వ ర్తిస్తూ గ్రామాన్నిపరిశుభ్రంగా ఉంచుతున్న గ్రామ పంచాయితీ కార్మికులు పండుగను ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో భోగి రోజున సగంపూట,సంక్రాంతి రోజున పూర్తి సెలవు ప్రకటించ డంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది,ఈ సందర్భంగా కార్మికుల మండల అధ్యక్షుడు ఠాకూర్ కేసర్ సింగ్ మాట్లాడు తూ మొట్టమొదటిసారిగా కార్మికులకు పండుగ పూట సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ సెలవు ప్రకటించడంతో కార్మికుల్లో ఆనందం వ్యక్తమౌతోందని అన్నారు.పేద బడుగు బలహీన వర్గా లకు చెందిన కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మాన వత్వాన్ని చాటారని అన్నారు.

## మా పల్లె ఆటలతో యువత ఉత్సహం

### ఆటలను ప్రారంభించి యువతను ఉత్సహ పరుస్తున్న సర్పంచ్ వీరన్న

**ప్రజాపక్షం/టేకుమట్ల :** మా పల్లె ఆటపాటలను సంక్రాంతి పండుగ సందర్బంగా మండలంలోని రామకృష్ణపూర్(వి) గ్రా మంలో ఘనంగా ఆటలను గ్రామ సర్పంచ్ వీరేషం,పాలకవర్గ సభ్యులు ,యువత ,గ్రామస్తుల అధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ మా పల్లె ఆటలు ప్రతి ఎటా నిర్వహించడం జరుగుతుందని గ్రామ యువత ఆరో గ్యంగా ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని క్రీడలు యువతకు శారీరక బలం మాత్రమే కాకుండా మానసిక ఉల్లా సాన్ని కూడా ఇస్తాయి అని అన్నారు.క్రీడకారులకు గ్రామంలోని సర్పంచ్ నాంపెల్లి వీరేషం,కర్రె శంకరయ్య,అప్పని స్వామి క్రీడ దుస్తువులు అందించారు,సమ్మెట హరికృష్ణ గౌడ్ క్రీడకారులకు ఆరటిపండ్లను,ఎడ్ల రమేష్,అనిల్,రాజు అన్నదమ్ములు మజ్జిగ, ఎంబాడి శ్రీనివాస్ రాగిజావను అందించి క్రీడకారుల మన్ననను పొందారు వారిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్ర మంలో యువత,గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## షౌకత్‌పల్లిలో టోర్నమెంట్

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామంలో టోర్నమెంట్ను మాజీ ఉపసర్పంచ్ మడావత్ రాజు, ఇరుగ దిండ్ల పరుశరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై రాజేష్ హాజరై నారు. ఆయనకు మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సూర రాములు మడ వత్తు రాజు, పరుశరాములు కలిసి ఎస్సైని ఘనంగా సన్మానించడం జరిగింది. ఎస్సై రాజేష్ యువతకు రోడ్డు భద్రత విషయంలోపలు సూచనలు చేశారు. ఆటలు ఆడడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆటలలో గెలుపు ఓటములు సహజమని వాటిని పట్టించుకోవద్దన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహభావంతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/కొల్చారం:** క్రీడలు స్నేహభావంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండల పరిధిలోని పైతర గ్రామంలో నిర్వహించిన పిపిఎల్ సీజన్ 3 ఫైనల్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దల ప్రోత్సాహం చాలా అవసరమని అన్నారు. పండగ వాతావరణం లో ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు సైతం గ్రామానికి చేరుకొని యువకులందరూ గ్రామంలో ఒక తాటిపై చేరి స్నేహపూర్వకంగా క్రీడా పోటీలలో పాల్గొనడం శుభసూచకమని అన్నారు. యువకులు గ్రామంలో కలివిడిగా ఉండి ఇతరులకు వారికి తోచిన సహాయ సహకారాలు అందించి ముందుకు వెళ్ళినట్లయితే రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. పిపిఎల్ సీజన్ 2 లో యువతకు ప్రోత్సాహంగా ఉండి ముందుకు నడిపించిన యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి సీజన్ 3 లో గ్రామ సర్పంచిగా ఉండడం చాలా సంతోషకరమని అన్నారు. పిపిఎల్ సీజన్ 3 లో 4 జట్లు నాలుగు రోజులపాటు క్రీడలలో పాల్గొని ఉత్సాహంగా ఫైనల్ విజేతకు విన్నర్ ట్రోఫీతో పాటు 20వేల రూపాయల నగదు ప్రోత్సాహం రన్నర్ విజేతకు రన్నర్ ట్రోఫీతో పాటు పదివేల రూపాయల ప్రోత్సాహ బహుమతిని అందజేశారు. గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు దొడ్ల ఆంజనేయులు, లక్ష్మీ పెంటయ్య, నిర్మల మల్లేశం, స్వర్ణలత విజయ్ కుమార్ ప్రభాకర్, పైతర గ్రామ ఉప సర్పంచ్ సుధాకర్, తుక్కాపూర్ గ్రామ ఉపసర్పంచ్ రవీందర్, బి ఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గౌరీ శంకర్, బిఆర్ఎస్ పార్టీ మండల యువత విభాగం అధ్యక్షులు తూనికపల్లి సంతోష్ రావు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎల్లేష్, ఆదం, నాలుగు జట్ల సభ్యులు నాలుగు జట్ల స్పాన్సర్స్ గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## సిద్దిపేట జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

### -మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులు కలసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈసంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో సుబీక్షంగా ఉండాలని, పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు. భోగి పండుగ మన అందరికి భోగ. భాగ్యాలు ప్రసాదించాలన్నారు. కనుమ పండుగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరికి శుభం కలుగాలని ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు. సంక్రాంతి సందర్భంగా ఎగరవేసి పతంగుల పట్ల చిన్నారులపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హరీష్‌రావు సూచించారు.

## పండుగలు ఐక్యత, ఆనందాన్ని తీసుకువస్తాయి

### బుస్సాపూర్ సర్పంచ్ రామసాగరం ఐలారెడ్డి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌:** పండుగలు గ్రామీణ ప్రజల జీవనంలో ఐక్యతను,ఆనందా న్ని తీసుకువస్తాయని బుస్సాపూర్ గ్రామ సర్పంచ్ రామసాగరం ఐలారెడ్డి అన్నారు. బోగి, సంక్రాంతి పండుగల సందర్బంగా బుధవారం సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు వాలీబాల్,క్రికెట్ పోటీలు నిర్వహించారు. మహిళలు,యువత కార్యక్రమాల్లో ఉత్సహంగా పాల్గోని విజయవంతం చేశారు. పండుగలు సాంస్కృతి,సాంప్రదాయాలను తెలియజేస్తాయని,యువతను క్రీడల వైపు మళ్లించడం వల్ల సత్ప్రవర్తనను పెంపోందించవచ్చని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో ప్రతిభ సాధించిన మహిళలకు,క్రీడలలో గెలుపోందిన యువతకు బహుమతులు అందజేశారు. ఉపసర్పంచ్ శివయ్య,రామసాగరం జైపాల్‌రెడ్డి,వార్డుమెంబర్‌లు పాల్గోన్నారు.



# కైట్ ఫెస్టవల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** తెలంగాణ బీ సీ రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు బుధవారం హుస్నాబాద్ పట్టణంలో కైట్‌ఫ్టెవల్‌ను పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై స్థానిక నాయకులతో కలిసి పతంగులను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.హుస్నాబాద్ నియోజకవర్గంను పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తామని అన్నారు. వచ్చె ఏడాదికి కైట్ ఫేస్టవల్‌ను పండి వంటలతో సీట్లతో బాజాభజంత్రీలతో ఊరెగింపుగా వచ్చి ఎల్లమ కట్ట చెరువుపై సంక్రాతి పండను అనందోత్సవాల మద్య జరుపుకుందామని అన్నారు. మండలం చుట్టు ఉన్న మహాసముద్రం గండి, బైరోని చెరువు, ఎల్లమ చెరువు ఎల్లమ్మ దేవాలయం అధునికరణ, పొట్లపెల్లి గ్రామంలోని శివాలయం , కొత్తకొండలోని వీరభద్రస్వామి దేవలయ అభివృద్ధి, రూరల్ డెవలఫ్‌మెంటు ఫారెస్టు ను అభివృద్ధి చేసి హుస్నాబాద్‌ను ఒక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్ది గత వైభవంను నేటి తరంకు చూసే విధంగా చేస్తామని అన్నారు. సంక్రాంతి పండగ అంటేనే రైతుల పండుగ రైతులు ఏలాంటి కష్టలు లేకుండ పాడి పంటలతో పిల్లపాపలతో సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని అశిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మెన్ కేడం లింగమూర్తి , మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు బొల్లి శెట్టి శివరెడ్డి, కమీషనర్ మల్లికార్జున్, ఏ సీ పి సదానందం, ,నాయకులు చిత్తారి పద్మ రవిందర్, సత్యనారయణ, సరోజన, రజిత, రాజు, సదానందం, వరప్రసాద్, నాగరాజు, పాల్గోన్నారు.



# ధూల్మిట్టలో ఘనంగా భోగి సంబరాలు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండల కేంద్రంలో భోగి, మరియు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మద్దూరు, ధూల్మిట్ట మండలాల వ్యాప్తంగా ప్రతిఇంటా బంధు మిత్రులతో ఆనందోత్సవాల నడుమ పండగను జరుపుకున్నారు. ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి ఆద్వర్యంలో గ్రామపంచాయితీ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో సంస్కృతి సంప్రదాయం ఉట్టిపడేలా అతివలు వేసిన రంగు రంగుల రంగవల్లులతో కనువిందు చేశాయి. మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటుగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలను, నగదు బహుమతులను పాలకవర్గంతో కలసి సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి అందించారు. గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజు, వార్డు సభ్యురాలు ఆలేటి లత లక్ష్మారెడ్డి, పాలకవర్గంతో పాటుగా కాంగ్రెస్ పార్టీ ధూల్మిట్ట మండల శాఖ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. రఫి, కాగ్రెస్ పార్టీ ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మహిళ సంఘాలు, గ్రామస్థులు, పాల్గోన్నారు.



# స్నేహపూర్వక సంబంధాలను మెరుగు పరిచేది క్రీడలు

### జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** మానసిక ఉల్లాసంతో పాటుగా, శారీరక దృఢత్వానికి అలాగే క్రమశిక్షణ, సమాజంతో స్నేహపూర్వక సంబంధాలను మెరుగు పరిచేదికలు ఈ క్రీడా టౌర్నమెంట్‌లు అని జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్, ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పిటీసి గిరి కొండల్‌రెడ్డిలు అన్నారు. జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్, బ్యాట్మ్ంటన్, తగ్ ఆఫ్ వార్, మరియు అండర్ 14 వారికి 100మీటర్ల పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, ఆటల పోటీలతో ప్రతి ఒక్కరిలో పోటితత్వం, క్రీడా స్పూర్తి ఎర్పడుతుందని ప్రస్తుత కాలంలో విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత క్రీడలకు ఇవ్వడం లేదని దీనితో విద్యార్థులు యూవత క్రమశిక్షణకు విరుద్ధంగా మారుతున్నారని దీని ప్రభావం ప్రస్తుత కాలంలో చవిచూడాల్సి వస్తుందని పేర్కోన్నారు. రానున్న కాలంలో ప్రతియోట క్రీడలను నిర్వహిస్తామని తెలిపారు. ఇలాంటివి మరి కొన్ని నిర్వహించడానికి మరి కొందరు ముందుకురావాలని క్రీడా స్పూర్తిని నింపాలనా అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పర్షరాములు, మాజీ సర్పంచ్‌లు గిరి కరుణ, తిరుపతి యాదవ్, బూర గంగాధర్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ సీనియర్ క్రీడాకారులు, గ్రామ విధ్యావేత్తలు పాల్గోన్నారు. క్రీడాకారులకు క్రీడా కిట్టులను సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాద వ్ అందించగా, గెలుపోందిన క్రీడాకారులకు మొదటి బహుమతి మాజీ జడ్పిటీసి గిరి కొండల్‌రెడ్డి10వేల రూపాయలు, రెండవ బహుమతులను 5వేల చొప్పున ఉప సర్పంచ్ పర్షరాములు, వార్డు సభ్యులు నరేష్‌లు అందించారు.



## పలు షాపుల్లో తనిఖీలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండల ప్రజలకు ఎస్ఐ శంకర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అల్లాదుర్గం లో గల వివిధ షాపులలో ఎస్సై శంకర్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, చైనా మాంజా అమ్ముకూడదని ఒకవేళ ఎవరైనా చైనా మంజ అమ్మినచో ఎవరైనా చైనా మాంజతో కైట్స్ ని ఎగరవేసిన వాటి వల్ల ఎవరికైనా గాయాలైన చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు. అలాగే పండగ కి ఊరెళ్ళే వాళ్ళు ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా బ్యాంక్ లాకర్లో కానీ తెలిసిన వారి దగ్గర గాని పెట్టి వెళ్ళవలసిందిగా, దూర ప్రయాణాలు చేసేటప్పుడు బైక్ అయితే హెల్మెట్ ధరించి జాగ్రత్తగా గమ్యవస్థానాన్ని చేరుకోవాలని తెలిపారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గ్ మండల పరిధిలోని వెంకట్రావ్ పేట్ గ్రామములో మాజీ సర్పంచ్ శ్రీశైలం జ్ఞపకార్థం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విలేజ్ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి హాజరై ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలిపి టాస్ వేసి తొలి మ్యచిని ప్రారంభించారు. అనంతరం బ్యాట్ చేత పట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా శేషారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసంతొ పాటు శారీరకధృఢత్వని క్రమశిక్షణనీ పెంచుతాయని పేర్కొన్నారు. గెలుపు ఓటముల కంటే క్రీడ స్ఫూర్తితో ఆడటం ముఖ్యమని యువతకు సూచించారు. సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, సాయిబాబా, విఠల్, క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న పథకాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి ఆధ్వర్యంలో 22 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, సర్పంచ్లు, శ్రీనివాస్ రెడ్డి, మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్, బుమ్ రెడ్డి, వీరన్న పటేల్, కవిత విటల్, డైరెక్టర్ రాజు, సదానందం, సత్యనారాయణ, బాలరాజ్, కేశ నాయక్, అంజయ్య, ప్రభు, చంద్రయ్య, చెన్నప్ప, పాపయ్య,కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా గోధాదేవి రంగనాయకుల కళ్యాణం

**ప్రజాపక్షం/బెజ్జంకి;** మండల పరిధిలోని దాచారం గ్రామంలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో బుధవారం సర్పంచ్ బైర మానస రాజేందర్ ఆధ్వర్యంలో గోదాదేవి రంగనాయకులు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో వాటర్ ప్లాంట్ పునరుద్ధరణ

**ప్రజాపక్షం/కొండపాక:** కూకునూర్‌పల్లి మండలంలోని తిప్పారం గ్రామంలో సర్పంచ్ ఆకుల భద్రప్ప తన సొంత నిధులతో గ్రామంలోని బాలవికాస వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులను చేయించి బుధవారం వినియోగంలోకి తీసుకొచ్చారు.చాలా రోజులుగా వాటర్ ప్లాంట్ మరమ్మతులకు నోచుకోక నిరూపయోగంగా ఉండటంతో ఎన్నికల హయంలో గ్రామస్తులు వారి దృష్టికి తీసుకెళ్ళగా హామీ మేరకు 50 వేల రూపాయాల వ్యయంతో మరమ్మతులు చేయించారు.ప్లాంట్ ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాలపల్లిలో భగవద్గీత పారాయణం

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** ధూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలోని వేనుగోపాల స్వామి దేవాలయంలో భోగి మకర సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామాలు సత్సంగమంతో పాటుగా అన్న ప్రసాద కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మపురం, నర్మేట, బండనాగారం, ఐనాసురం తదితర గ్రామాల గురువులు, భక్తులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ పాల్గొన్న గురువులకు శాలువాలతో సన్మానించి, సంభావన అందజేశారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండః** పోటీలు, యువతకు క్రీడలు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గ్రామ ప్రజలకు గ్రామ పంచాయతీ తరుపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా గురువారం నెక్కొండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని మహిళలు తమ తమ ఇళ్ల ముందే స్వంత రంగులతో ముగ్గులు వేయవచ్చని, జడ్జిలు వారికి కేటాయించిన వార్డులలో తిరిగి విజేతలను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. 1 నుండి 5 వార్డులు, 6 నుండి 9 వార్డులు, 10 నుండి 14 వార్డుల వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నెక్కొండ హస్కూల్‌లో ఉదయం 10గంటలకు 40 సంవత్సరాలలోపు యువతీ యువకుల కోసం ఆఫ్ వార్ పోటీ నిర్వహించన్నట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనలనుకునేవారు సింగం ప్రశాంత్ 8500179891, లైశెట్టి వినయ్ 9573878595లను సంప్రదించవచ్చని గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం కోరారు.

**జనగామ:** జనగామ జిల్లాలో సంక్రాంతి సంబురాలు వెల్లివిరుస్తున్నాయి. భోగి మంటలు, పిండి వంటలు, రంగవల్లులు, పంతంగుల ఆటలతో అందరు ఎంతో సంబురంగా సంక్రాంతి పండగ జరుపుకుంటున్నారు. మొదటి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, మూడో రోజు మకర సంక్రాంతి జరుపుకోనుండగా గురువారం భోగిపండుగ ఘనంగా జరిగింది. ఆడపడుచులు ఉదయాన్నే తమ ఇళ్ల ముందు ముగ్గులు వేస్తూ వివిధ రంగులతో అలంకరించారు. సాంప్రదాయం ప్రకారం ఆవుపేడతో గొబ్బెమ్మలు చేసి కుంకుమ, పసుపు బొట్టు పెట్టి గరక పోసలు పెట్టి పూజలు చేసి ముగ్గుల మధ్యలో పెట్టి పూజలు చేశారు. నవ ధాన్యాలతో పాటు రేగుపళ్లు వేసి మొక్కలు చెల్లించారు. అనంతరం తమ ఇష్ట దైవాలను తలుచుకొని పూజలు చేశారు. పిండివంట చేస్తూ పోయి చుట్టు ఆడపడుచులు అందరు చేరి చేరో పని చేస్తూ సంబురంగా వంటలు చేసుకున్నారు. ఇక చిన్నారులు పంగులు ఎగరవేస్తూ ఆనందంగా గడిపారు. మొదటి రోజు భోగి పండుగ సంబురంగా జరిగింది. ఇక పశువులు ఉన్న వారు తమ పశువులను నీటితో కడిగి మొక్కలు చెల్లించారు.



# వైభవంగా గోదాదేవి కల్యాణం

ప్రజాపక్షం, కమలాపూర్ః శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భోగి సందర్భంగా గోదా దేవి కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ పూజలో గ్రామంలోని భక్తులు పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. గోదాదేవి ఆశీస్సులు ప్రజలు పొందాలని ఆకాంక్షించినట్లు పూజారి తెలిపారు. పూజా కార్యక్రమంలో పరాశరం సత్యనారాయణ చార్యులు, పరాశరం రామాచార్యులు, పరాశరం వెంకటా చార్యులు, రాఘవచార్యులు, కందదై తిరువెంగలా చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

**నెక్కొండః** భక్తి, నిబద్ధతకు ప్రతీకంగా నిలిచిన గోదాదేవి నేటితో తిరుప్పావై గోదాదేవి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి. మార్గశిర మాసం మొత్తం 30 రోజుల పాటు మహిళలు ఉదయాన్నే లేచి, గోదాదేవి రచించిన 30 పాశురాలను శ్రద్ధాభక్తులతో ఆలపిస్తూ స్వామి అమ్మవార్లకు నిత్యం పొంగలి ప్రసాదాలు అర్పించడం ఈ ఉత్సవాల ప్రధాన విశేషం. ప్రతి ఏటా ఈ మాసంలో ప్రతి గ్రామంలోని దేవాయాలలో గోదాదేవి ఉత్సవాలు నిర్వహిస్తారు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అటూ ఏడు రోజుల వారి కార్యక్రమాలు గ్రూపుల ద్వారా గ్రామ మండల, జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా విశేషమైన ప్రాప్తిరాన్ని చూడగొన్నాయి. నిత్యపూజలు, శ్రీరంగ రంగా నాథుడిని భర్తగా పొందాలనే దైవభక్తితో గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాలు, భక్తి మాత్రమే కాదు నిబద్ధత, ఆత్మశుద్ధి, సమర్పణ భావాలను సైతం బోధిస్తాయి. భగవంతుడిని పొందాలంటే భక్తితో పాటు క్రమశిక్షణ అవసరమని గోదాదేవి జీవితం ఒక గొప్ప సందేశంగా నిలుస్తుంది.



ప్రత్యేకంగా మహిళలు ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా కుటుంబ శ్రేయస్సు, సుఖ సంతోషాలు కలుగుతాయని విశ్వాసం, దేవాలయాల్లో, గృహాలలో భక్తి వాతావరణం నెలకొని, భజనలు, పూజలు, పొంగలి నైవేద్యాలతో మార్గశిర మాసం ఆధ్మాత్మిక కాంతిని వెదజల్లింది. గోదాదేవి ఉత్సవాలు భక్తిని జీవిత విధానంగా మార్చుకోవాలనే సందేశాన్ని అందిస్తూ, ప్రతి భక్తుని హృదయంలో నిలిచిపోయేలా ముగిశాయి.

## అరుణోదయ కాలనీలో ఘనంగా భోగి సంబరాలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** సకల భోగభాగ్యాలను ప్రసాదించే భోగిపర్వం మకర సంక్రమణానికి తొలి వేడుక అని గోపాల్ పూర్ అరుణోధయ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్య క్షులు నల్లూరి మధు ప్రధాన కార్యదర్శి జాటోత్ రతన్ సింగ్ అన్నారు. భోగి పండగ పురస్కరించుకుని వినాయకుని ప్రాంగనంలో ప్రాత కాల సమయం లో నిలువునా కట్టెలు పెట్టి భోగి మంటలు వేశారు. కాలనీ వాసులు పాత వస్తువులు కర్రలు వేసారు పాటలు పాడుతూ సందడి చేసారు అనంతరం మధు, రతన్ సింగ్ లు బారతీయ సంస్కృతి గొప్పదని, తెలుగు వారి పెద్ద పండగ భోగి సంక్రాంతి కనుమ అని అన్నారు.అష్టదిక్కులు అనుకూలించి పంటలు సమృద్ధిగా పండి, సంపదలు చేకూరి, ఇంటింటా ఐశ్వర్యం వర్ధిల్లే భోగి సంతోష సంబరమై మురిపిస్తుందని అన్నారు. గౌరవ అధ్య క్షులు పోరిక రాజారాం నాయక్ మాట్లాడుతూ భోగ్యం అంటే ధనం, ధాన్యం, సిరిసంపదలు అని, వీటిని భూమి అందిస్తుందని భూమి ద్వారా లభించిన భాగ్యాలను ఆస్వాదించేవారే భోగులు అని అన్నారు. ఈ వేడుకల్లో గౌరవ ప్రెసిడెంట్ పోరిక రాజారాం నాయక్, సబ్బని శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి ఇనుగాల సుదర్శన్, తాటికొండ శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు లక్ష్మ ణ్ నాయక్, గుర్రం వేణు గౌడ్, కామిడి సతీష్ రెడ్డి,నల్లూరి శ్రీనివాస్, రమణా రెడ్డి, కాలనీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బాపురావుకు నివాళి అర్పించిన పూజల హరికృష్ణ



**ప్రజాపక్షం/సిద్ధిపేటఅర్బన్:** సిద్ధిపేట అర్బన్ మం డలం బూర్గుపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు బాబురావు అకాల మరణం పట్ల సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తీవ్ర సంతాపం తెలిపి, ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబురావు గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన నిబద్ధత గల నాయకుడని, ఎన్నో కష్టాలు, ప్రతికూల పరిస్థితిలు ఎదురైనా పార్టీని వీడకుండా, మాజీ మంత్రి అనంతుల మదన్‌మోహన్‌కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ కాం గ్రెస్ పార్టీకి సేవలందించారు. ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి,కలీమోద్దీన్,ముద్దం లక్ష్మి, బాలయ్య, కనకయ్య తదితరులు పాల్గోన్నారు.

## సర్పంచ్ మండల ఫోరమ్ అధ్యక్షుడిగా యాదగిరి ఎన్నిక



**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షునిగా బిల్ల యాదగిరిని బుధవారం కాంగ్రెస్ పార్టీ వేలేరు మండల అధ్యక్షుడు కత్తి సంపత్ అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షునిగా ఎన్నికకు సహకరించిన వివిధ సర్పంచ్ లకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు నియోజకవర్గ ఎంఎల్ఏ కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని శాలపల్లిలో మంగళవారం సర్పంచ్ కూరపాటి అశోక్, బుధవారం పీచరలో సర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలను నిర్వహించి పోటీలలో పాల్గొని విజేతలైనవారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలలో వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా అరిసెలు, సకినాలు, బొబ్బట్లు తదితర పండుగ వంటకాలను సిద్ధం చేసి ఆసుపత్రి సిబ్బందికి వడ్డించారు. పండుగ వాతావరణం ఆసుపత్రి ప్రాంగణాన్ని కళకళలాడేలా చేసింది. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## కార్మికులకు నూతన వస్త్రాలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గుండంపల్లి గ్రా మపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారికి గ్రామానికి చెందిన మార్గం నరేష్ కుమార్ పండగ సందర్భంగా నూతన వస్త్రాలను అందించారు. గ్రామపంచాయతీ కా ర్యాలయంలో సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య, ఎఎంసి చైర్మన్ పుష్పాల నరసయ్యతో కలిసి వస్త్రాలను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

## యువకుడి వద్ద గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోనీ చందోలి గ్రామ శివారులో బుధవారం బచ్చల రామ్ చరణ్ అనే యువకుడి నుంచి 89 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. యువకుడు గంజాయితో వెళుతున్నాడని సమాచారం అందగానే చందోలి గ్రామ శివారులో గల రోడ్డులో పోలీసులు తనిఖీలు నిర్వహించి అటుగా వెళుతున్న యువకుడిని అందులోకి తీసుకొని తనిఖీ చేయగా యువకుడి నుంచి 89 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని విచారించగా అతడి వివరాలు తెలుసుకోగా వెల్గటూర్ మండలంలోని జగదేవ్ పేట గ్రామానికి చెందిన బచ్చల రామ్‌చరణ్ అనే యువకుడు చెడు వ్యసనాలకి బానిస అయి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన సాయి సిద్ధు వర్ధన్ అనే వ్యక్తి దగ్గర గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి పలువురికి ఎక్కువ ధరకు విక్రయించడానికి అలవాటుపడ్డాడు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు చందోలి గ్రామ శివారులో తనిఖీ చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న 89 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకొని సాయి సిద్ధు వర్ధన్ ,రామ్ చరణ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గొర్రెపల్లిలో ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గొర్రెపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలతో ముగ్గుల పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పాల్గొని రంగురంగులతో ముగ్గులు వేసి ప్రతిభ కనబరిచారు. కాగా ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలకు చీరలను, పాల్గొన్న వారికి క్లాసు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## కబడ్డీలో ద్వితీయ స్థానంలో భీమ్‌గల్ క్రీడాకారిణులు



**ప్రజాపక్షం/భీమ్‌గల్:** సంక్రాంతి సంబరాలలో భాగంగా అంకాపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి సహకారంతో ఉమ్మడి జిల్లాస్థాయి మహిళల, పురుషుల కబడ్డీ టోర్నీ నిర్వహించగా భీమ్‌గల్ క్రీడాకారినులు రెండవ స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కూతురు సుచరిత రెడ్డి మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఓటమి చెందినప్పుడు నిరుత్సాహపడకుండా ప్రతి రోజు ప్రాక్టీస్ చేయాలంటూ గెలుపొందిన క్రీడాకారినిలను అభినందించారు. భీమ్‌గల్ జట్టుకు షీల్డ్‌తో పాటు 11 వేల నగదు బహుమతిని వీడీసీ, స్థానిక ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి సహకారంతో అందించామన్నారు. కార్యక్రమంలో గోపిరెడ్డి, సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షులు గంగారెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగాధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేందర్, పీడీ, ఎన్ఆర్ఐ ఎన్‌సి గంగారెడ్డి పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం




**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బొల్లక్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బేగంపేట రాజు, బండపల్లి అధ్యక్షునిగా ఏడ్గి దత్తును నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. నూతనంగా నియమకమైన అధ్యక్షులు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కొరకు ముందుండి రానున్న స్థానిక ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కొరకు శాయశక్తులా కష్టపడి పార్టీని ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. తమపై నమ్మకం ఉంచి గ్రామ అధ్యక్షులుగా నియమించినందుకు గాను నూతన అధ్యక్షులు మండల అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీకటి విఠల్, శ్రీరాములు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బతండాలో బైక్ చోరీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని దుబ్బతండా గ్రామంలో ఒక మోటార్ సైకిల్ చోరికి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన రత్లా సంతోష్ ఈ నెల 8వ తేది రాత్రి తన ఇంటి ముందు ఏపీ 25ఏసీ1134 నంబర్ గల హీరో హోండా స్ప్లెండర్ ప్లెస్ బైక్‌ను పార్క్ చేసి నిద్రపోయారు. మరుసటి రోజు తెల్లవారు జామున నాలుగు గంటలకు లేచి చూసే సరిచి అక్కడ వాహనం కనిపించలేదు. చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎంత వెతికినప్పటికీ బైక్ జాడ లభించకపోవడంతో, గుర్తు తెలియని వ్యక్తులు దానిని దొంగిలించినట్లు సంతోష్ నిర్ధారించుకున్నారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన ఎన్జీవోస్ బృందం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**ఉమ్మడి జిల్లాలోనే పాడి పంటలకు నెలవుగా ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టును బుధవారం ఇథియోపియా నీటిపారుదల మంత్రిత్వశాఖ, సినర్గోస్ ఇంటర్నేషనల్ ఎన్జీవో నుండి 6 గురు సభ్యులతో కూడిన బృందం సందర్శించింది. వారు ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, విపత్తు నిర్వహణ, ఆయకట్టు వివరాలు తెలుసుకున్నారు. ఈ వివరాలను సూపరిండెంట్ ఇంజనీర్ దక్షిణామూర్తి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సాల్మాన్, ఇతర ఇంజనీర్ల బృందం వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వివరాలు తెలిపినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ 6 గురు సభ్యుల బృందం స్మార్డైవ్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎల్ నారాయణ, డైరెక్టర్ రఘుకిరణ్, ప్రోగ్రాం మేనేజర్ వరప్రసాద్ సౌజన్యంతో వర్కింగ్ ఆఫ్ ఇరిగేషన్ సెక్టార్ అండ్ వాటార్ మేనేజ్‌మెంట్ అనే ఇంటర్నేషనల్ స్టడీ అండ్ ఎక్స్పోజర్ విజిట్ ప్రోగ్రాంలో భాగంగా సందర్శించినట్లు వారు పేర్కొన్నారు.

## ఓటరు జాబితాలో అవకతవకలపై నిర్లక్ష్యం తగదు



**ప్రజాపక్షం/ఖానాపూర్:**పట్టణ ఓటరు జాబితాలో అవకతవకలు ఉన్నాయని తెలిసిన వాటిని సవరించకుండా ఎన్నికలకు వెళ్లడం తగదని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన నాయకులు,ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కి గతంలో మెమోరాండం ఇచ్చి ఓటర్ జాబితాలో ఒక బూత్ కు చెందిన ఓట్లు బిఎల్ఓల నిర్లక్ష్యం వలన ఓట్లు మరొక బూత్లోకి మారినవని ఎవరి బూత్ లోకి వాళ్ళ ఓట్లు మార్చాలని,ఎన్నిసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నందున బుధవారం రోజున మరొక సారి విన్నవించేందుకు వెళ్ళగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మెమోరాండం తీసుకోవడానికి నిరాకరించారని,కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో వారికి ఫోన్‌లో వివరించగా ఓటరు సవరణ సమయం అయిపోయిందని,ఇప్పుడు మార్చలేము అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.మెమోరాండం సిబ్బందికి ఇస్తామని తెలుపగా తీసుకోవడానికి నిరాకరించారు.అందువలన మున్సిపల్ కార్యాలయం గేటుకు మెమోరాండం సమర్పించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని,ఒకటే వార్డులో 234 వేరే వార్డు ఓట్లు కలపడం దారుణం అని మిగతా వార్డుల్లో కూడా వార్డుతో సంబంధం లేని ఓటర్లను కలిపారని ఇది ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమని,రాష్ట్ర అధికార పార్టీకి అధికారులు పనిచేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాయిని సంతోషపట్టణ ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాస్ కొండవేణి రమేష్, ఆత్మ నిర్భర్ భారత్ అసెంబ్లీ కన్వీనర్ పోల్సాని అన్ని రావు, పట్టణ ఉపాధ్యక్షుడు జెట్టి సురేందర్, ఆసం సాయికృష్ణ, మాదాసు మురళీ, బత్తుల నారాయణ, రాపెల్లి రవీందర్, ఎనగందుల నారాయణ, పీసర నర్సయ్య, అన్నపెన్న రాజశేఖర్,దుర్గి అజయ్ గౌడ్, పంభాల ప్రశాంత్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి



**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్/మంచిర్యాల:**బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ హయంలోనే క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని ఆ పార్టీ సీనియర్ నాయకులు డా. రాజా రమేష్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన 'కన్నీరు పెడుతున్న క్యాతనపల్లి' శ్వేత పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో క్యాతనపల్లికి జరిగిన అభివృద్ధి శూన్యమని, నాడు బాల్క సుమన్ నిధులు మంజూరు చేయించి 90 శాతం పనులు పూర్తి చేసిన ప్రాజెక్టులకే నేడు మంత్రి వివేక్ ప్రారంభోత్సవాలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇండ్ల పట్టాలు, విద్యుత్ సబ్ స్టేషన్లు, రోడ్లు, వీధి దీపాలు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే గ్రౌండ్ వంటి ఎన్నో సౌకర్యాలు కల్పించినట్లు గుర్తు చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనత కూడా బిఆర్ఎస్ దేనని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్మశాన వాటికలు, కమ్యూనిటీ భవనాలు, మహిళా భవనాల నిర్మాణాలను నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. మంత్రి వివేక్ హయంలో క్యాతనపల్లి కన్నీరు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలోనే ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు రామిడి కుమార్, మేడిపల్లి సత్యం, మాజీ కౌన్సిలర్లు మల్లయ్య, మహేష్, తిరుపతి, అనిల్ రావు, సత్తయ్య, రాజు, కుమార్, భూమయ్య, ఓదెలు, సతీష్, చంద్రకిరణ్, రాజేందర్, అరుణ్ రిషి పాల్గొన్నారు.

## వైభవంగా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

### నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కోనప్ప



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:**కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడ కాలనీలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదా దేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు, రైతులు సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు కోనేరు కోనప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలువేరు సత్యానారాయణ, కమల్ కిషోర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/జన్నారం:**వాట్సాప్ గ్రూపులలో వచ్చే అపరిచిత లింకులను ఓపెన్ చేసి సైబర్ మోసగాళ్ల బారిన పడవద్దని హెడ్ కానిస్టేబుల్ గోవింద్ సూచించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బుధవారం ఎస్ఐ గొల్లపల్లి అనుష ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, ఇతర సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఈ చాలన్ పేరుతో వచ్చే సందేహాస్పద లింకులు, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, గంజాయి వినియోగం లేదా రవాణాపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం సంభవిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గోవింద్, కానిస్టేబుల్ శ్రీనివాస్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## హాజీపూర్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర

**ప్రజాపక్షం/హాజీపూర్:**హాజీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బుగ్గగట్టు వద్ద ఈ నెల 28 నుండి 31 వరకు శ్రీ సమ్మక్క సారలమ్మల జాతరను నిర్వహించనున్నారు. ఈ జాతర నిర్వహణ బాధ్యతలు కార్యక్రమాలు గద్దెల ప్రధాన పూజారి చింతకింది లచ్చక్క, కోయ పూజారుల ఆధ్వర్యంలో జరుగుతాయని నిర్వాహకులు వెల్లడించారు. సమ్మక్క సారలమ్మల గద్దెలకు సంబంధించి ఎటువంటి కమిటీలు గాని కమిటీ సభ్యులు గాని లేరని వెల్లడించారు. స్థానిక సర్పంచ్ హాజీపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేయాలని పూజారి పిలుపునిచ్చారు.

## గృహజ్యోతి పథకంపై అవగాహన

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని లక్కంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం మండల విద్యుత్ శాఖ ఏఈ నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షతన అదిలాబాద్ జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ శేషారావు, విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినియోగదారులకు అవసరమైన మేరకు విద్యుత్తు ని వినియోగించుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం గృహ జ్యోతి లబ్ధిదారులకు సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని లబ్ధిదారులు మండల విద్యుత్ శాఖ సిబ్బంది, ఆడే లక్ష్మ ణ్, లైన్మెన్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో వివాహిత అదృశ్యం

**ప్రజాపక్షం/ఎడపలి:** ఎడపల్లి మండల కేంద్రంలో ముత్యాల శిరీష (27) అనే వివాహిత అదృశ్యమైనట్లు ఆమె భర్త మరాఠీ వీరేందర్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎడపల్లికి చెందిన మరాఠీ వీరేందర్ రావుకు, ముత్యాల శిరీషకు ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి మూడు ఏళ్ల కుమారుడు ఉన్నారు. ఈ నెల పదో తేదిన దంపతుల మధ్య స్వల్ప గొడవ జరిగింది. ఆ తరువాత శిరిష ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లగా వీరేందర్ ఆమెను వెతికి పట్టుకొని ఎడపల్లిలోని ఆమె తల్లిగారి ఇంటికి తీసుకెళ్లి అప్పగించారు. అయితే ఈ నెల 12వ తేదిన మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో శిరిష తన పుట్టింటి నుంచి ఎవరికీ చెప్పకుండా మళ్ల బయటకు వెళ్లిపోయింది. భర్త, అత్తమామలు కలిసి బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో వీరేందర్ రావు బుధవారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.